# చిన్నకుటుంబం

— అనంతరామచంద్రయ్య




రాత్రి తొమ్మిది గంటలయింది.

ఆకాశం వెక్కి వెక్కి ఏడుస్తున్నట్టు తుంపర తుంపర్లగా జల్లు కురుస్తోంది. ఆ సమయంలో ఓ హోటల్లో ఓ మూల వద్ద స్టూల్ పై కూచుని సిగరెట్ వెలిగించాడు రాంబాబు.

అతనికి కాలం బరువుగా సాగుతోంది. మనసు బరువుగా వుంది. ఆలోచనలు బరువుగా సాగుతున్నాయి.

జీవితాన్ని గురించి జీవితంలో ఎదురయ్యే అనూహ్యమైన సంఘటనల గురించి ఆలోచిస్తునే వున్నాడు. ఏవో తియ్యటి జ్ఞాపకాలు ఒక్కసారి ఉబికొచ్చాయి. గతం మెరుపులా మెరసి తన మొదటి రాత్రి కళ్ళలో దోబూచులాడింది.

❋ ❋ ❋

ఆనాడు శోభనం రాత్రి.

గదంతా అత్తర సువాసనలతో నిండిపోయింది. పూల పాన్పుపై పరుండి ఏదో నవల పట్టుకొని అమ్మాయి కోసం తదేకంగా ఎదురు చూస్తున్నాడు రాంబాబు.

రాధ వయ్యారపు చిందులతో, తత్తరపాటు నడకతో వస్తుంటే ఆమెను చూసి పుస్తకం మూసేశాడు.

అతని పెదాలపై చిరునవ్వు మెరిసింది.

మేలిమి బంగారపు బొమ్మలా వున్న రాధ వచ్చి గుమ్మంగది తలుపుకి ఆనుకొని నిలబడింది. క్రీగంట చూపులతో.

చిలిపిగా రమ్మంటూ చెయ్యి ఊపాడు రాంబాబు.

'రానుపో' అన్నట్టు బుంగమూతి పెట్టి తల తిప్పుతుంది రాధ,

అయినా మనస్సు-ఆమె కళ్ళను, అటు వైపుకే తిప్పింది.

చిరునవ్వు నవ్వాడు.

మళ్ళీ రమ్మంటు సంజ్ఞచేశాడు. దీనంగా ముఖంపెట్టి అదోలా చూశాడు.

ఈసారి ఆమె హృదయం కాస్త మెత్తబడింది. చిరునవ్వులు చిందిస్తూ పవిటని సవరించుకొని, చీర కుచ్చిళ్ళను సవరించుకుంటు ముసిముసిగా నవ్వింది,

నల్లని నాగులా పొడవైన వాలుజడను ముందుకి వేసుకొంది. పిరుదులు దాటి గిలిగింతలు పెడుతున్న జడ చివర అల్లికలు పెడుతూ అందంగా వయ్యారం నడకతో గదిలోకి వస్తుంటే సముద్రంలా పొంగిపోయాడు రాంబాబు.

రాంబాబు కొంగుని గట్టిగా పట్టుకోవటం వల్ల ఆమె పైట కాస్త జారిపోయింది. సిగ్గుతో ఆమె లేతబుగ్గలు ఎర్రబడ్డాయి.

రాధను బిగువుగా వాటేసుకుని శంఖం లాంటి ఆ మెడను ముద్దుపెట్టుకున్నాడు. ఆ వేడికి మెలికలు తిరిగింది రాధ. ఆమెను తన వైపుకు లాక్కొని ఆమె ఎర్రని పెదవుల మీద ముద్దుపెట్టుకున్నాడు.

"అబ్బ.... ఊరోక్కండి." చిలిపిగా మందహాసం చేసింది రాధ.

"రాధా! ప్రేమకోసమే పుట్టాం మనం, ప్రేమకోసమే జీవిద్దాం. ప్రేమకోసమే మరణిద్దాం" అంటూ ఆమెను తన బిగికౌగిట్లోకి తీసుకొని గుండెకేసి హత్తుకున్నాడు రాంబాబు


శోభనం అన్నమాట మధురానుభూతులని రేకెత్తిస్తోంది. కౌగిట్లో నుండి తేరుకొని కళ్ళు తెరిచారు.

అడుగులో అడుగువేస్తు పాన్పుపై ఒరిగారు ఇద్దరూ.

అతను ఆమెను మీదికి లాక్కున్నాడు.

✻ ✻ ✻

అకస్మాత్తుగా ఎవరో తట్టి లేపినట్టుగా మెలుకువ వచ్చింది రాంబాబుకు. కళ్ళు తెరచి చూశాడు. ఆమె కొద్దిగా మగతగా కళ్ళు తెంచి చూపింది అర్థంలో,




"మనకు పాప వద్దండీ....బాబు కావాలి" అంది భర్త చెవిలో రాధ.

ఎవరైతేనేం? కనటం నీవంతు. పెంచడం నావంతు. నీకెందుకీ దిగులు." ముక్తసరిగా అన్నాడు.

"చూడండి! మీరెంతైనా చెప్పండి,ఒకర్ని మించి కనటం నావల్లకాదు అంది రాధ గోముగా.

రాంబాబుకు ఎక్కువ మంది పిల్లలంటే ఇష్టం. అదే చెప్పాడు,

మీకేం మగవారు ఎన్నైనా చెప్పొచ్చు. కనే వాళ్ళకు తెలుస్తుంది ఆ బాధయేమిటో ...." అంది చిరుకోపంగా రాధ.

"కనక ముందే పెద్ద ఆరిందలా చెప్పొచ్చావ్....!

రాధా నువ్వెన్నైనా చెప్పు భగవంతుడిస్తున్న సంతానాన్ని ఆపుకోవటం ఈ జన్మలో జరుగదనుకో....ఎందరైనా సరే వారి ఆలనపాలన చూసే భారంనాది, ఇక ఏం నిర్ణయించుకుంటావో, నిర్ణయించుకొని నీ అభిప్రాయాన్ని ఇప్పుడే చెప్పేశెయ్....అన్నాడు నిక్కచ్చిగా.

ఆ మాటకు నివ్వెరబోయింది రాధ.

"నా అభిప్రాయానికి విలువలేనపుడు ఇక నిర్ణయం అంటూ ఏముంటుంది! అందుకే మీ అభిప్రాయం ప్రకారమే నడుచుకోవాలనుకుంటున్నాను!" అంది రాధ..

దుప్పటి ముసుగులో దూరిన రాంబాబును అనుసరించి ఆ ముసుగులోనే దూరిపోయింది రాధ.

సిగరెట్ చివర వేళ్ళను కాల్చడంలో ఇహంలోకొచ్చాడు రాంబాబు. ఇలా గతం తన కళ్ళలో దోబూచులాడింది.

"ఏమండీ" అన్న రాధ పిలుపు వినడంతో రాంబాబు తృళ్ళిపడ్డాడు.

సినిమాలో కన్నుమూసి తెరిచేలోగా సీను మారిపోయినట్టు మారిపోయింది రాంబాబు సంసారం. లేచి కూర్చున్నాడు రాంబాబు. నిండు చూలాలయిన రాధ ఓమూల మంచంపై మూలుగుతూ కనిపించింది ఆమె. రెండు కళ్ళు జలపాతంలా ఉన్నాయి. కన్నీళ్ళ ఏకధారగాకారుతున్నాయి ఇల్లంతా నిశ్శబ్దం, పిల్లలంతాతలోమూలసొమ్మసిల్లిపడుకున్నారు.ఏమండిమందులుతెచ్చారా? అంది రాధ గద్గద స్వరంతో "లేదు" అన్నట్టు మౌనంగా తలూపాడు.

ఉదయంనుంచి మందులకోసం, అప్పులవేటలో తిరిగి అలసిపోవడంతో నిరాశ, నిస్పృహలు ఆయనముఖంలో స్పష్టంగా కనిపిస్తున్నాయి. చేతిలోనె నలిగిన మందుల కాగితం తనకాళ్ళ కింద పడిపోయింది. అది చూడగానే జీవచ్ఛవంలా అయిపోయాడు. గుండెలో ఏదో తీరని ఆవేదన చెలరేగింది.

ఉబుకుతున్న కన్నీటిని తుడుచుకుంటూ రాధను సమీపించాడు. ఆమె నీరసంగా ఉంది ఆలోచనలు ఆమెని చంపుతున్నాయి. అలసట




**లోపం**

"మీ వంశములో వాళ్ళంతా కోతులు తోక ఒక్కటే తక్కువ"

"మీ వాళ్ళకి ఆ లోపం కూడా లేదుగా!"

—రాధాకృష్ణ (పొన్నూరు)




వల్ల ఆమె కళ్ళు మూతలు పడుతున్నాయి. గత రాత్రినుంచి తిండితిప్పలు లేకుండా పడివున్న పిల్లలను చూసి గతుక్కుమన్నాడు. ఊపిరితీసి వదలడంచేత ఆమె గుండెలపైన వేసినఅతని చేతులు ఆమెకు స్పర్శనిచ్చాయి. అతనికిచీకటి తెరలు కమ్ముకొచ్చాయి.తమాయించుకున్నాడు

"ఆవేశం మనిషిని అంధున్ని చేస్తాయండి ఇప్పుడెంత బాధపడ్డ ఏం ప్రయోజనం చెబితే విన్నారాముందుచూపులేక చేతులార ఈదరిద్రపు దేవతను ఆరాధించాము. సంతోషంగ వచ్చి కూర్చున్నది. ఇప్పుడు చేసేదేమున్నది,చీమల కున్నంత తెలివి మనకు లేకపోయింది. కన్నీటిని తుడుచుకుంటూ అంది రాధ.

రాంబాబు తన అసమర్ధతను అసహ్యించుకుంటూ అలుముకుపోయిన దరిద్రంలో ఊపిరాడక ఉక్కిరి బిక్కిరై అచేతనంగా ఉండిపోయ్యాడు.

"ఏమండి! ఇలా చేతులుకట్టుకొనికూర్చుంటె ఎలాగండి? నాసంగతి అటుంచి ఈపూట పొట్టపోసుకునే ఉపాయం వెతకండి. ఈ సారయినా, నామాటవిని ఏ స్నేహితుడినయినా అర్థించండి" కిర్రుమన్న పిల్లవాన్ని అదుముతూ అంది రాధ.

స్థాణువులా అయిపోయిన రాంబాబు తన మొహాన్ని ప్రక్కకు తిప్పుకొని శూన్యంలోకి చూస్తూ ఉండిపోయాడు. అతనికళ్ళు అవిరామంగా వర్షిస్తున్నాయి. అరణ్యం అంటుకొని మహావృక్షాలు కూలిపోతుంటేచూస్తున్నవాడిలా స్థంభించిపొయ్యాడు. రెండు చేతుల్లో రాధ ముఖాన్ని తనవైపుకు తిప్పుకొని "రాధా! నీ మాట పెడచెవిన పెట్టి సంసారాన్ని పరిమితం చేసుకోలేకపోయాను నన్ను క్షమించు" గద్గద స్వరంతో అన్నాడు రాంబాబు. అయినా రాధలో అసంతృప్తి మేఘాలు కమ్ముకున్నాయి.

తన ముగ్గురి పిల్లలను చేరదీసుకొని వారి తలలను నిమురుతూ ఉండిపొయ్యాడు రాంబాబు. ఆరాత్రి అందరూ పస్తులుండిపొయ్యారు అర్ధరాత్రి దాటినా అస్తవ్యస్తమైన మనసు రాంబాబును నిద్రపోనీడంలేదు. మనసుకు ఎంత నచ్చ చెప్పుకున్నా ఆరాత్రి సరిగ్గా నిద్ర పట్టడంలేదు. బతుకుగురించి భయం, భవిష్యత్తు గురించి బెంగపడటంవల్ల తెల్లవారగవే ఎటో ఇల్లువిడిచి పోవాలనుకున్నాడు రాంబాబు కాని ఇంకా తాను చెయ్యవలసినవి. చక్కబెట్టాల్సినవి ఎన్నో మిగిలిఉన్నాయి. మరి అవన్ని ఎప్పుడు పూర్తవుతాయి? ఎలా పూర్తవుతాయి? జీవితంలో ముప్పై ఎనిమిదేళ్ళు శ్రమించినా ఇంకా చక్కబడని చిక్కులు చిక్కువీడని సమస్యలు మిగిలివున్నాయి.ఆలోచనలలోనుండి తేరుకోలేని రాంబాబు ఒక్క ఉదుటనలేచి నిలబడ్డాడు. తేరిపార చూశాడు. అందరూ గాఢనిద్రలో మునిగిఉన్నారు.ఎక్కడో నాలుగు గంటలు కొట్టిన చప్పుడు వినిపించింది. ఉలిక్కిపడి ఆలోచనలొంచి వాస్తవంలోకి వచ్చాడు రాంబాబు.

అతను భారంగా నిట్టూర్చాడు.రాధమొహంలోకి చూశాడు అంతే. కళ్ళు మూసుకొనివున్న ఆమె మొహంలో నిర్వికారం గోచరిస్తుంది. ఇప్పటివరకు ఆమె మాటల్ని అతను నిర్లక్ష్యం చేశాడు. ఆ సంగతి అతనికి తెలుసు. పిల్లలు అమాయకంగా చెల్లాచెదురుగాపడి నిద్రలో వున్నారు. ఆకాశంలో మబ్బు ఆవరించింది. లోకం మసక చీకటినుండి ఇంక తేరుకోలేదు. ఎక్కడ అలికిడిలేదు. ఇంక కొద్దిసేపట్లో అతను వెళ్ళనున్నాడు.

ఈ పరిసరాలనుంచి దూరంగా వెళ్ళాలనుకున్నాడు ఈ ఇంటికి ఋణం తీరిపోతుంది. మెల్లగా ఇంటిలోపలనుంచి బయటపడ్డాడు.పది అడుగులు ముందుకేసి వెనుదిరిగిచూశాడు. గుండెల్లోనుండి దు:ఖం తన్నుకొచ్చింది.తమాయించుకున్నాడు.గుండె దిట్టవు చేసుకొని తిరిగి చూడకుండా వెళ్ళిపొయ్యాడు.


❊ ❊ ❊

తూర్పున తెల్లబడుతోంది. ఆకాశంలో నక్కినక్కి దాగినట్లు మేఘాలుసూర్యునిచుట్టుముట్టాయి. వాహనాలు మామూలుగా రాకపోకలు సాగిస్తున్నాయి.

టాంక్‌బండ్ కూడలిలోవున్న అంబేద్కర్ విగ్రహంమీద అనుకోకుండ సూర్యకిరణాలు ప్రసరింపబడ్డాయి. ఆ కిరణాలతో ఆ నాయకుని వదనం విప్పారింది. అంతలో విగ్రహంక్రింద కూర్చున్న రాంబాబుపైకూడ ఆసూర్య కిరణాలు పడ్డాయి.

ఆవెచ్చని కాంతికి కళ్ళు తెరిచాడు దారినపొయ్యేవారిని చూస్తూ వుండిపొయ్యాడు అదృ

## ఒకే బస్




రాము, సోము బస్‌స్టాండ్‌లో నిలబడ్డారు. రాముకి ఆరో నెంబరు బస్సు కావాలి. సోముకి రెండో నెంబరు బస్సు కావాలి. కొంతసేపయ్యాక 62 నెంబరు బస్సు వచ్చింది. "ఇద్దరి బస్సు ఒకేసారి వచ్చేసింది పద" అంటూ ఆనందంగా బస్సెక్కేసారు.

—రాధాకృష్ణ (పొన్నూరు)

## ఫస్ట్ వచ్చావా?



"ఏరా! నువ్వెప్పుడయినా స్కూల్లో ఫస్టొచ్చావా?" గోపిని దగ్గరకు తీసుకుంటూ అడిగాడు మాస్టారు.

"గంట కొట్టగానే స్కూలు బయట కొచ్చే విద్యార్థుల్లో నేనే ఫస్టొస్తుంటాను" గర్వంగా చెప్పాడు గోపి.

—రాధాకృష్ణ (పొన్నూరు)

ష్టంకొద్ది అప్రయత్నంగా ఓ స్నేహితుడు కనిపించాడు. ఓ వుదుటున లేచి నిలబడ్డాడు. రాంబాబు పెదవులమీద మందహాసం విరిసింది కనిపించిన స్నేహితుడు సత్యమూర్తిని హలో అన్నాడు రాంబాబు. సత్యమూర్తి వెను తిరిగి చూశాడు. రాంబాబునుచూస్తూ నిర్లిప్తంగ నిలబడిపొయ్యాడు సత్యమూర్తి.

"గుడ్‌మార్నింగ్" అంటూ చిరునవ్వుతో వచ్చి నిలబడ్డాడు రాంబాబు. సత్యమూర్తి వదనంలో మాత్రం ఎప్పటిలాంటి నవ్వులేదు. కనీసం విష్‌కూడా చెయ్యకుండా సూటిగా రాంబాబు కళ్ళలోకి చూస్తూ ఉండిపొయ్యాడు అంతలో సత్యమూర్తికి స్ఫురణకొచ్చినట్లు. కళ్ళలో కాంతులు దోబూచులాడుతున్నాయి. ఒరేయ్ సత్యం....నన్ను గుర్తు పట్టలేదా! నీ బాల్య స్నేహితున్ని రాంబాబును" అని తన్ను తానే పరిచయం చేసుకున్నాడు రా ం బా బు. అప్పుడు సత్యమూర్తి తేరుకొని "హల్లో రాంబాబు నువ్వట్రా! ఎంత మారిపొయ్యావు ఎక్కడున్నావు? ఏం చేస్తున్నావు?" గుక్క తిరగకుండా అన్ని రకాల ప్రశ్నలు వేశాడు సత్యమూర్తి. ఏ ప్రశ్నకు సమాధానం ఇవ్వలేదు రాంబాబు. పైగా అతని వదనంలో ఏ కోశాన ఆనందపుఛాయలు కనిపించడంలేదు సత్యమూర్తికి.

"ఏమిట్రా....దిగులుగా వున్నావు? ఏం జరిగింది?" ప్రాధేయపడ్డట్టు అడిగాడు సత్యమూర్తి.

ఏం చెప్పాలో....ఎలా....చెప్పాలో ఆవేదన చూపులతో సత్యమూర్తి కళ్ళకేసి చూశాడు రాంబాబు.

అతని ఆవేదన అర్ధమయింది సత్యమూర్తికి "సరే హోటల్‌కెళ్ళి కాఫీ త్రాగుదాం పద అంటూ ప్రక్కనున్న హోటల్‌కెళ్ళి కాఫీలు తెప్పించుకున్నారు.

రాంబాబు కాఫీ తాగుతూ తన సంసారం కధను చెప్పుకొని కన్నీరు పెట్టుకున్నాడు

చిన్ననాటి స్నేహితుని మనసులోని ఆవేదన సత్యమూర్తిని చలింపజేసింది.

"చచ్చిపోతున్న మాకు వెతకబోయిన తీగలా దొరికావు" అంటూ సత్యమూర్తిని ఇంటికి తీసుకెళ్ళాడు రాంబాబు.

సత్యమూర్తి. రాంబాబు చిన్ననాటిమిత్రులు ఆరేళ్ళు స్కూల్‌లో ప్రాణమిత్రులుగా ఉండి. చదువుకున్నారు. ఇక సత్యమూర్తి ఫాదర్ అక్కడినుండి ట్రాన్స్‌ఫర్ అవడంతో సత్యమూర్తి రాంబాబుకు దూరమయ్యాడు. మళ్ళీ ఇవాళే కలిశాడు. వాళ్ళ మధ్య మంచిస్నేహం ఉన్నప్పటికి సాహసించి తన మనసులోని మాటను సత్యమూర్తికి చెప్పలేకపోతున్నాడు రాంబాబు.

ఆ ఇంటిల్లిపాదిని తేరిపార చూస్తున్నాడు సత్యమూర్తి. ఇంట్లో క్షామం. తాండవంచేస్తుంది. ఎక్కడ చూసినా నిరాశా. నిస్పృహ. ఆకలి. చీకటి పూటగడవడమే కష్టమవుతున్న పరిస్థితిలో రాధ మళ్ళీ గర్భం ధరించడం లోలోనె బాధపడ్డాడు సత్యమూర్తి. రాధ నీరసంగా వుంది. ఆమె కళ్ళనిండా నీళ్లతో అదురుతున్న పెదాలతో చేతులెత్తి నమస్కరించింది సత్యమూర్తికి.

"దిగులు పడకమ్మా ఎవరో నవ్వుతారని, ఎగతాళి చేస్తారని బాధపడకండి. "తన ఎడమ చేత్తో ఆమె తలపైన ఆప్యాయంగా నిమిరాడు సత్యమూర్తి.


టోసిపోయిన పనిపిల్లలను ఎత్తుకొని ఓదార్చాడు మూగావేదనలో వున్న రాంబాబును మరీ తట్టిలేపాడు సత్యమూర్తి.

"రాంబాబు గతాన్ని మరచిపొండి. తప్పులు చెయ్యడం మనిషికి సహజం మీరు అనుకోకుండా తటస్థించారు కాబట్టి ప్రస్తుతానికిడబ్బులు లేవు. అందుకు నాచేతి ఉంగరాన్ని మీకిస్తున్నాను. దీన్ని పూర్తిగా అమ్మేసి మీ కష్టాలను దూరం చేసుకోండి నేనిక్కడే ఎక్సైజ్ డిపార్ట్‌మెంట్‌లో పనిచేస్తున్నాను. మళ్ళీ మీరొకసారి కలుస్తే. తప్పకుండా సహాయం చేస్తాను" అంటూ సెలవు తీసుకొని వెళ్లిపోయ్యాడు సత్యమూర్తి.

కాంతిలేనివారి ముఖాలలో వెలుగొచ్చింది.

"ఏమండీ! చూశారా! మనం కుటుంబ నియంత్రణ పాటించివుంటే ఈ పరిస్థితి వచ్చేది కాదుకూడా" అంది రాధ.

రాంబాబు తలవంచుకున్నాడు తనవల్ల జరిగిన పొరపాటుకు పశ్చాత్తాపపడుతున్నట్టు! ●




వాదన

ఆదేమిటిరా బుజ్జీ నీవు అమ్మతో అలా వాదించడం తప్పుకదూ అడిగాడు లాయర్ తన కొడుకుని.

మరి నీవు రోజూ జడ్జితో వాదించడం తప్పుకాదేంటి చెప్పాడా గడుగ్గాయి.

గోలి శ్రీనివాస్
(తగరపువలస)



ఎలా చెప్తారు?

"మధూ! మనిషి చనిపోయాడని ఎలా నిర్ణయిస్తారు" అడిగాడు సుధాకర్

"మగవాడైతే గుండె ఆగినప్పుడు స్త్రీ అయితే నాలుక ఆడడం ఆగినప్పుడు" తాపీగా చెప్పాడు మధు.

ఇనుగంటి శ్రీనివాసరావు
(బొబ్బిలి)

